# ఇండియన్ పాలిటీ

**1.** కిందివాక్యాలను పరిశీలించి, వాటిలో సరైన వాటిని గుర్తించండి.

ఎ) 'ప్రజాపద్దుల సంఘం' భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ద్వారా సమర్పించిన వినియోగ, విత్త నివేదికలను పరిశీలిస్తుంది.

బి) ప్రజాపద్దుల సంఘంలో లోక్‌సభ నుంచి 10 మంది, రాజ్యసభ నుంచి 5 మంది, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు.

1) ఎ మాత్రమే సరైంది  2) బి మాత్రమే సరైంది

3) ఎ, బి రెండూ సరైనవి  4) ఎ, బి రెండూ సరికావు

**2.** **ప్రతిపాదన (A):** భారత రాజ్యాంగంలో రాష్ట్ర మంత్రిమండలిలోని మంత్రుల సంఖ్య గురించి నిర్దిష్టంగా వ్యాఖ్యానించలేదు.

**హేతువు (R):** మంత్రిమండలిలోని సభ్యుల సంఖ్యను నిర్ణయించడంలో అనేక ఒత్తిడులు పనిచేస్తాయి.

1) A, R రెండూ విడివిడిగా సరైనవి కానీ, A కి R సరైన వివరణకాదు.

2) A, R రెండూ సరికావు.

3) A, R రెండూ విడివిడిగా సరైనవి, A కి R సరైన వివరణ.

4) A సరికానిది, R మాత్రమే సరైంది.

**3.** కింద పేర్కొన్న వేటిలో 'సంక్షేమ రాజ్యం' (Welfare state) గురించి చక్కగా నిర్వచించారు?

1) భారత రాజ్యాంగ ప్రవేశిక

2) రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు

3) ఆదేశిక సూత్రాలు

4) ఏదీకాదు

**4.** మన దేశంలోని స్థానిక ప్రభుత్వాల ఆర్థికపరమైన రాబడి, అధికారాలకు సంబంధించి సరైన వాక్యం ఏది?

1) స్థానిక ప్రభుత్వాలకు వాటి కార్యకలాపాల పరిధిలోని అన్ని అంశాలపై ఛార్జీలు విధించే అధికారం ఉంది.

2) స్థానిక ప్రభుత్వాలకు సంబంధిత శాఖల అనుమతితో పన్నులు విధించే అధికారం ఉంది.

3) స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా పన్ను విధించే అధికారం ఉంది.

4) స్థానిక ప్రభుత్వాలకు చట్టం అనుమతించిన పన్నులను విధించే అధికారం ఉంది.

**5.** కింద పేర్కొన్న అంశాలను ఒక క్రమపద్ధతిలో అమర్చండి.

ఎ) మింటోమార్లే సంస్కరణలు  బి) క్రిప్స్ మిషన్

సి) కేబినెట్ మిషన్  డి) మాంటెగ్-ఛేమ్స్‌ఫర్డ్ నివేదిక

1) ఎ, డి, బి, సి  2) ఎ, డి, సి, బి  3) బి, ఎ, సి, డి  4) ఎ, బి, డి, సి

**6.** కింద పేర్కొన్న ఏ ప్రాథమిక హక్కును డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 'భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిది' అని పేర్కొన్నారు?

1) మత స్వాతంత్ర్యపు హక్కు  2) సమానత్వపు హక్కు

3) రాజ్యాంగ పరిహారపు హక్కు  4) ఆస్తి హక్కు

**7.** ఏదైనా ఒక పంచాయతీ రద్దయిన సందర్భంలో తిరిగి ఎంత కాలంలోపు మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి?

1) ఒక సంవత్సరం  2) 3 నెలలు  3) 6 నెలలు  4) 8 నెలలు



www.eenadupratibha.net

**8.** పార్లమెంటు ఉభయసభల్లో సభ్యుడు కాకపోయినప్పటికీ కిందివారిలో ఎవరికి సమావేశాల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది?

1) భారత అటార్నీ జనరల్ 2) భారత ప్రధాన న్యాయమూర్తి

3) సొలిసిటర్ జనరల్ 4) ఆడిటర్ జనరల్

**9.** కిందివాటిని జతపరచండి.

i. పంచాయతీ సమితి a) పశ్చిమ్ బంగ

ii. బ్లాక్ పంచాయతీ b) ఉత్తర్ ప్రదేశ్

iii. తాలూకా పంచాయతీ c) గుజరాత్

iv. క్షేత్ర పంచాయతీ d) మధ్యప్రదేశ్

1) i-c, ii-a, iii-b, iv-d 2) i-c, ii-b, iii-d, iv-a

3) i-a, ii-d, iii-c, iv-b 4) i-a, ii-d, iii-b, iv-c

**10.** కింద పేర్కొన్న ఏ అంశం భారత రాజ్యాంగంపై అధిక ప్రభావాన్ని చూపింది?

1) 1935 భారత ప్రభుత్వ చట్టం 2) కెనడా రాజ్యాంగం

3) అమెరికా రాజ్యాంగం 4) బ్రిటన్ రాజ్యాంగం

**11.** భారత రాజ్యాంగంలోని 136వ అధికరణం ద్వారా సుప్రీంకోర్టుకు సంక్రమించే అధికారం ఏది?

1) అప్పీలేట్ అధికారం 2) రిట్ అధికారం

3) ప్రత్యేక అనుమతితో అప్పీల్ అధికారం 4) ఏదీకాదు

**12.** కిందివాటిని జతపరచండి.

i. ఫ్రెంచ్ రాజ్యాంగం a) రాష్ట్రపతి పాలన

ii. జపాన్ రాజ్యాంగం b) జీవించే హక్కు

iii. బ్రిటిష్ రాజ్యాంగం c) అటార్నీ జనరల్

iv. భారత ప్రభుత్వ చట్టం – 1935 d) గణతంత్ర విధానం

1) i-b, ii-d, iii-a, iv-c 2) i-d, ii-b, iii-c, iv-a

3) i-d, ii-b, iii-a, iv-c 4) i-d, ii-a, iii-c, iv-b

**13.** భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలకు సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) ఆదేశిక సూత్రాలకు న్యాయసంరక్షణ ఉంది.

బి) భారత రాజ్యాంగంలోని 35 – 53 వరకు ఉన్న నిబంధనలు ఆదేశిక సూత్రాల గురించి తెలియజేస్తాయి.

సి) ఆదేశిక సూత్రాలను అమలుచేయడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించాల్సి ఉంటుంది.

1) ఎ, బి, సి 2) బి, సి మాత్రమే

3) ఎ, సి మాత్రమే 4) సి మాత్రమే

**14.** పంచాయతీ వ్యవస్థను మొదటిసారిగా ఏయే రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు?

1) గుజరాత్, మహారాష్ట్ర 2) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు

3) రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ 4) గుజరాత్, తమిళనాడు

www.eenadupratibha.net

**15.** భారత రాష్ట్రపతిని 'ఎలక్టోరల్ కాలేజీ' ఎన్నుకుంటుంది. అయితే ఇందులో ఎవరెవరు సభ్యులుగా ఉంటారు?

1) లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలిలో ఉన్న సభ్యులందరూ.

2) ఎన్నికైన లోక్‌సభ, రాజ్యసభలోని సభ్యులు.

3) లోక్‌సభ, రాజ్యసభలోని సభ్యులందరూ.

4) ఎన్నికైన లోక్‌సభ, రాజ్యసభలోని సభ్యులు మాత్రమే

**16.** కిందివాటిలో ప్రాథమిక హక్కులకు సంబంధించి సరైన వాక్యం ఏది?

1) ప్రాథమిక హక్కులకు న్యాయ సంరక్షణ ఉంటుంది.

2) భారత రాజ్యాంగంలోని మొదటి భాగంలో వీటిని పేర్కొన్నారు.

3) ప్రస్తుతం రాజ్యాంగంలో ఏడు ప్రాథమిక హక్కులు ఉన్నాయి.

4) ప్రాథమిక హక్కులకు న్యాయ సంరక్షణ లేదు.

**17.** భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ దేనికి సంబంధించింది?

1) కేంద్ర, రాష్ట్ర జాబితాలోని అంశాలకు

2) వివిధ భాషలకు సంబంధించిన సమాచారానికి

3) పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన అంశాలకు

4) భారత దేశానికి సంబంధించిన పౌరత్వ భావనలకు

**18.** భారత ప్రభుత్వ చట్టం 1935 ప్రకారం కిందివాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

ఎ) కేంద్రంలో ద్వంద్వ పాలనను రద్దుచేసి, రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు.

బి) కేంద్ర, రాష్ట్రాల మధ్య సమాఖ్య వివాదాలను పరిష్కరించడానికి 1938లో ఫెడరల్ కోర్టును ఏర్పాటు చేశారు.

సి) దీన్ని భారత రాజ్యాంగానికి నకలుగా పేర్కొంటారు.

1) ఎ మాత్రమే    2) ఎ, బి, సి సరైనవి    3) సి మాత్రమే    4) ఎ, బి మాత్రమే

**19.** ప్రాథమిక విధులకు సంబంధించి సరైన వాక్యం ఏది?

ఎ) ప్రాథమిక విధులను రష్యా రాజ్యాంగం నుంచి గ్రహించారు.

బి) ప్రస్తుతం 10 ప్రాథమిక విధులు ఉన్నాయి.

సి) ప్రాథమిక విధులు భారత రాజ్యాంగంలోని 2వ భాగంలో పొందుపరిచారు.

డి) జనవరి 3న ప్రాథమిక విధుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు.

1) ఎ, బి, సి, డి సరైనవి    2) ఎ, డి మాత్రమే

3) బి, సి, డి మాత్రమే    4) ఎ, బి, డి మాత్రమే

**20.** కింద పేర్కొన్న జాబితా, అందులోని అంశాలకు సంబంధించి సరికాని వాటిని గుర్తించండి.

1) కేంద్ర జాబితా – పౌరసత్వం    2) రాష్ట్రజాబితా – బీమా రంగం

3) ఉమ్మడి జాబితా – అడవులు    4) రాష్ట్ర జాబితా – వ్యవసాయం

**21.** నూతన రాష్ట్రాలను ఏర్పాటుచేయడం, రాష్ట్ర సరిహద్దులను మార్చడం లాంటి అంశాలను ఏ షెడ్యూల్‌లో పేర్కొన్నారు?

1) 2వ    2) 7వ    3) 10వ    4) 1వ

www.eenadupratibha.net

**22.** కిందివారిలో రాజ్యాంగ పరిషత్‌కు ప్రాతినిధ్యం వహించని మహిళ ఎవరు?

1) విజయలక్ష్మి పండిట్ 2) హంసామెహతా

3) దుర్గాబాయి దేశ్‌ముఖ్ 4) రాజాదేవి అమృత్‌కౌర్

**23.** సాధారణ బిల్లు ఆమోదం పొందడంలో ఏవైనా విభేదాలు తలెత్తిన సందర్భంలో రాష్ట్రపతి ఏ ఆర్టికల్ ప్రకారం ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు?

1) 356 2) 111 3) 108 4) 17

**24.** ఎన్నవ రాజ్యాంగ సవరణ ద్వారా వయోజన ఓటింగ్ వయోపరిమితిని 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించారు?

1) 61వ 2) 62వ 3) 63వ 4) 64వ

**25.** 73వ రాజ్యాంగ సవరణ దేనికి సంబంధించింది?

1) రాష్ట్రపతి పాలన 2) హైకోర్టుల ఏర్పాటు

3) పంచాయతీరాజ్ వ్యవస్థ 4) రాష్ట్రాల మధ్య వివాదాలు

**26.** భారత రాజ్యాంగంలోని ఏ భాగం జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి ఒక ప్రత్యేక ప్రతిపత్తిని కల్పిస్తోంది?

1) భాగం XXI 2) భాగం XIX 3) భాగం XI 4) భాగం IX

**27.** ఒక హైకోర్టు అధికార పరిధిని ఏదైనా ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి విస్తరించడం అనేది దేని ద్వారా జరుగుతుంది?

1) రాష్ట్రపతి ఆదేశం ద్వారా

2) పార్లమెంటు శాసనం ద్వారా

3) భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశం ద్వారా

4) ఉపరాష్ట్రపతి ఆదేశం ద్వారా

**28.** కిందివాటిలో ఏ సంస్థ/ సంస్థలకు ప్రధానమంత్రి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?

1) జాతీయ అభివృద్ధి మండలి 2) అంతర-రాష్ట్ర మండలి

3) జాతీయ జలవనరుల మండలి 4) అన్నీ

**29.** భారత సుప్రీంకోర్టు అధికార పరిధిని దేని ద్వారా విస్తరించవచ్చు?

1) భారత రాష్ట్రపతి ఆదేశం ద్వారా

2) పార్లమెంటు తీర్మానం ద్వారా

3) పార్లమెంటు శాసనం ద్వారా

4) భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశం ద్వారా

**30.** ప్రశ్నోత్తరాల సమయం తర్వాత సభలో మౌఖిక రూపంలో ప్రశ్న అడిగితే దాన్ని ఏ విధంగా పిలుస్తారు?

1) అనుబంధ ప్రశ్న 2) నక్షత్ర గుర్తున్న ప్రశ్న

3) స్వల్ప వ్యవధి ప్రశ్న 4) గుర్తింపులేని ప్రశ్న

## జవాబులు

1-1; 2-3; 3-3; 4-4; 5-1; 6-3; 7-3; 8-1; 9-3; 10-1; 11-3; 12-2; 13-4; 14-3; 15-2; 16-1; 17-1; 18-3; 19-2; 20-2; 21-4; 22-4; 23-3; 24-1; 25-3; 26-1; 27-2; 28-4; 29-3; 30-1.

**రచయిత: కోటపాటి హరిబాబు**